సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
SK1 one NEWS HD
శ్రీ సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 127 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | సోమవారం 27-07-2026

## కూటమి పాలనకు రెండేళ్లు:

# నేటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం

### నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

రెండేళ్ల కూటమి పాలనపై నేటి నుంచి 45 రోజుల పాటు డోర్ టు డోర్ ప్రచారం

ప్రభుత్వ విజయాలను, హామీల అమలును ప్రజలకు వివరించాలని నేతలకు చంద్రబాబు ఆదేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచన

అనుచరులుగా కాదు, నాయకులుగా ఎదగాలని పార్టీ శ్రేణులకు పిలుపు

గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రేపటి నుంచి (సోమవారం) 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'డోర్ టు డోర్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది.



## మన యువశక్తిని చూసి గర్వపడుతున్నా: 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

దేశ యువశక్తిపై గర్వంగా ఉందన్న ప్రధాని మోదీ

'మన్ కీ బాత్'లో యువత సాధించిన విజయాల ప్రస్తావన

'విక్రమ్-1' ప్రయోగంతో అంతరిక్ష రంగంలో నవశకం

సైన్స్ ఒలింపియాడ్స్‌లో స్వర్ణ పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 136వ ఎపిసోడ్‌లో దేశ యువత సాధిస్తున్న విజయాలపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతరిక్షం నుంచి సైన్స్ ఒలింపియాడ్స్ వరకు వివిధ రంగాల్లో యువత అద్భుత ప్రతిభ కనబరుస్తోందని, దేశ యువశక్తిని చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ఇటీవల విజయవంతమైన 'విక్రమ్-1' ప్రయోగం ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో నింపిందని మోదీ పేర్కొన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యంలో ప్రైవేటు రంగం అభివృద్ధి చేసిన తొలి రాకెట్ అని,

## యూపీలో పొత్తుకు సిద్ధం..

## అఖిలేశ్‌కు అసదుద్దీన్ ఓవైసీ ఓపెన్ ఆఫర్



యూపీలో బీజేపీని ఓడించేందుకు ఎస్పీతో పొత్తుకు సిద్ధమన్న అసదుద్దీన్ ఓవైసీ

ఇప్పుడే చర్చలకు సరైన సమయం, ఎన్నికల తర్వాత బాధపడొద్దని అఖిలేశ్‌కు సూచన

దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో మరోసారి



## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?

కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లేఖ

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని ఖండించిన రాహుల్

శాంతియుత నిరసనపై పెల్లెట్ గన్లు వాడారని తీవ్ర ఆరోపణ

దాడికి అనుమతి ఎవరు ఇచ్చారో చెప్పాలని లేఖలో డిమాండ్

మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకున్నారని విమర్శ

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత వారం విద్యార్థులపై జరిగిన పోలీసు దాడి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. విద్యార్థులపై జరిగిన ఈ "క్రూరమైన దాడి"కి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆదివారం ఒక లేఖ రాశారు. ఈ దాడిలో ప్రాణాంతకమైన పెల్లెట్ గన్లను ప్రయోగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే, జూలై 20న జంతర్ మంతర్ వద్ద "న్యాయమైన, జవాబుదారీతనంతో కూడిన విద్యా వ్యవస్థ" కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

## ఈ అవినీతిని కట్టడి చేయకుంటే

# ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది

### మాకు ఆత్మగౌరవం కావాలి

నియోజకవర్గ పరిధిలో గౌరవం లేదంటూ ఆక్రోశం

కనీస సమాచారం లేకుండానే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రభుత్వ శాఖల్లో, కొందరు అధికారుల్లో అవినీతి విపరీతంగా పెరుగుతోంది

డిప్యూటీ సీఎం భట్టికి దళిత ప్రజాప్రతినిధుల గోడు



రాష్ట్రంలోని దళిత ప్రజా ప్రతినిధులు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధపడ్డారు. పార్లమెంటు సభ్యులుగా, శాసనమండలి, శాసన సభ్యులుగా ప్రజాక్షేత్రంలో గెలిచినప్పటికీ... ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద కనీస మర్యాద లేకపోవడం పరాజయం కంటే ఘోర అవమానంగా భావిస్తున్నట్లు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధిగా గెలిచినందుకే ఈ అవమానాలు పడాల్సి వస్తుందా? అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం

చిగురుగుంట-బి.సానత్తం గనుల్లో 12,500 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా



ఏపీ తలుపుతట్టిన మరో 'బంగారు' అవకాశం..

చంద్రబాబు సొంత జిల్లాలో భారీ పసిడి నిక్షేపాలు!

ఈ-వేలంలో పాల్గొనడానికి ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ సన్నాహాలు

వేలం లేకుండానే గనుల్ని కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు ప్రభుత్వం కసరత్తు



## మోదీ ప్రభుత్వ అహంకారం ఓడింది

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. ఘాటుగా స్పందించిన మల్లికార్జున ఖర్గే
- విద్యార్థుల గొంతుక ప్రభుత్వ గర్వాన్ని దించిందని వ్యాఖ్య
- ఇది యువత విజయం, మోదీ మొండితనం ఓటమన్న ఖర్గే
- ప్రియాంక గాంధీ రియాక్షన్ వైరల్



## మన రాష్ట్రంలోనూ అడుగుతున్నాం..

# రాజీనామా చేస్తారా

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లుగా డీఎస్సీ అక్రమాలపై బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేస్తారా అని మాజీ సీఎం వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రశ్నించారు.

ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ పలు ఆరోపణలు చేశారు.

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లుగా డీఎస్సీ అక్రమాలపై బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేస్తారా అని మాజీ సీఎం వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ పలు ఆరోపణలు చేశారు. "నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఇది ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నైతికత, బాధ్యతాయుతమైన జవాబుదారీతనానికి ప్రతీకగా నిలుస్తోంది'.



## కర్ణాటక అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోకపోతే మనకు నీళ్లుండవు

తుంగభద్రపై అక్రమంగా డ్యామ్‌లు కడుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

కృష్ణా, భీమా ప్రాజెక్టుల నీళ్ల రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు.

ఫ్యూచర్‌లో తెలంగాణకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తుంగభద్రపై అక్రమంగా డ్యామ్‌లు కడుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కృష్ణా, భీమా ప్రాజెక్టుల నీళ్ల రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ఫ్యూచర్‌లో తెలంగాణకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కృష్ణా, భీమా నదులపై కర్ణాటక కడుతున్న అక్రమ ప్రాజెక్టుల సందర్శనకు మాజీ మంత్రులు

## ఇది యువత సాధించిన విజయం

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ




నీట్-యూజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

ఇది యువత సాధించిన విజయమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హర్షం

యువత గొంతును ఎప్పటికీ ఎవరూ అణచివేయలేరని ప్రియాంక వ్యాఖ్య

## వైఎస్ షర్మిల త్వరగా,

# సంపూర్ణంగా కోలుకోవాలి

### స్మగ్లర్లకు సహకరిస్తే ఉపేక్షించం: పవన్

కార్గిల్ విజయ్ దివస్.. అమరవీరులకు చంద్రబాబు, పవన్ నివాళి..

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే.. ఎవరినీ ఉపేక్షించబోమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హెచ్చరించారు.

కడప జిల్లా అవధూత కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో రూ.కోటిన్నర విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న విషయాన్ని అధికారులు పవన్‌కు తెలిపారు.

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే.. ఎవరినీ ఉపేక్షించబోమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. కడప జిల్లా అవధూత కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో రూ.కోటిన్నర విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న విషయాన్ని



## 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ అర్హతపై త్వరలో

# ఇండియా కూటమి నేతలను కలుస్తా

### బెదిరించడం మోడీకి అలవాటుగా మారింది

శాసనసభ, లోక్‌సభకు పోటీ చేసే కనీస వయో పరిమితిని 25 ఏళ్ల నుంచి 21కి తగ్గించే అంశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ మరోసారి స్పష్టం చేశారు.

ఇవాళ ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడిన సీఎం.. 21 ఏళ్ల వయస్సులోనే యువతీ యువకులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, సివిల్ సర్వెంట్లుగా, మేయర్లుగా, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా కాగలుగుతున్నప్పుడు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎందుకు అర్హులు కాకూడదన్నారు.



శాసనసభ, లోక్‌సభకు పోటీ చేసే కనీస వయో పరిమితిని 25 ఏళ్ల నుంచి 21కి తగ్గించే అంశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నా శాయశక్తులా

# సత్ప్రవర్తనతో మెలగాలి

సి. ఐ ఇంతియాజ్ భాష




**డోన్ టౌన్, జూలై 26,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఉదయం వీక్లీ కౌన్సెలింగ్ లో భాగంగా పట్టణంలో ఉన్న రౌడీ షీటర్లు అందరికి సి ఐ ఇంతియాజ్ భాష కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది,పట్టణంలో రౌడీ షీటర్లు అందరూ సత్ప్రవర్తనతో జీవనం కొనసాగించాలని, రౌడీ షీటర్లు ఏదైనా నేరము లో పాల్గొనడం, శాంతి భద్రతలకు విఘాతం కల్గించడం చేస్తే చట్ట పరమైన పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించడమైనది, డోన్ పట్టణంలో త్వరలో రాబోవు మున్సిపల్, పంచాయతీ , మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలలో మీ పైన గట్టి నిఘా ఉంచుతామని ఎటువంటి అల్లర్లు, గొడవలు చేస్తే అత్యంత కఠినంగా చర్యలు ఉంటాయని రౌడీ షీటర్లకు సి ఐ ఇంతియాజ్ బాషా హెచ్చరిక చేశారు, ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లుగుండు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం





**వెల్దుర్తి, జూలై 26 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని జాతీయ రహదారిపై అల్లుగుండు పెట్రోల్ బంకు సమీపంలో శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం రాత్రి వేళ అదే మార్గంలో ప్రయాణించిన పలు వాహనాలు మృతదేహంపై వెళ్లడంతో శవం పూర్తిగా నుజ్జునుజ్జు అయి గుర్తుపట్టలేని స్థితికి చేరింది. సమాచారం అందుకున్న వెల్దుర్తి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి ఆచూకీ తెలియకపోవడంతో అల్లుగుండు గ్రామ వీఆర్వో ప్రసాద్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 74/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 106(1) (హిట్ అండ్ రన్) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శవపరీక్షలో మృతుడి కుడిచేతిపై "జి. దాసప్ప", "జి. రంగమ్మ" అనే పేర్లతో పచ్చబొట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యక్తి గురించి ఎలాంటి సమాచారం తెలిసిన వారు వెంటనే వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు: ఎస్ఐ, వెల్దుర్తి: 9121101118 సీఐ: 9121101114

# శాస్త్రవేత్తల అపురూప సృష్టి.. మునగాకుతో ఆవుకు సూపర్ ఫుడ్.. కిలో రూ. 2 కే దాణా



మునగాకు మనుషులకు సంజీవని అని అంటారు. ఎందుకంటే 300 లకు పైగా వ్యాధులను నయం చేసే శక్తి ఈ మునగాకులో ఉందని పరిశోధనలలో తేలింది. అయితే ఇప్పుడు ఈ మునగాకుతో చేసే ఆహారం ఆవులకు కూడా సూపర్ అని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు మునగ ఆకులతో ఒక ఫార్ములాను తయారు చేశారు. దీనిని ఆవులకు తినిపించినప్పుడు అద్భుతమైన ఫలితం వచ్చింది. ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పశువులను ఆరోగ్యంగా ఉంచి.. పాల ఉత్పత్తిని అద్భుతంగా పెంచే దేశీ ఫార్ములాను అభివృద్ధి చేశారు. ఈ ఫార్ములా ప్రత్యేకత ఏమిటంటే ఖరీదైన సప్లిమెంట్ ఆధారంగా తయారు చేసింది కాదు. భారతీయులు అద్భుతమైన ఔషధగుణాలు ఉన్న మొక్క మునగ అని భావిస్తారో దానిని నుంచి తయారు చేశారు. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని తయారు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. మునగాకుతో చేసిన పొడిని పశువులు తినే ఆహారంలో చేర్చినప్పుడు ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పాల ఉత్పత్తి 20 నుంచి 25 శాతం పెరిగింది. అలాగే ఆవుల శరీరంలో ప్రోటీన్, జింక్, ఫైబర్ పరిమాణంలో గణనీయమైన పెరుగుదల కనిపించిందని చెప్పారు. ఈ స్వదేశీ ఫార్ముల అతిపెద్ద మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని లక్షణం దీని ధర. మన దేశంలో సాధారణంగా పశువుల దాణా కిలోకు 10 నుంచి 15 రూపాయలు ఖర్చవుతుంది. అయితే ఇప్పుడు ఈ మునగ ఆకుతో పశువులకు దాణా కిలోకు కేవలం 2 రూపాయల ఖర్చుతోనే తయారు చేయవచ్చు. ఇలా ఖర్చు తక్కువ కావడం వలన పాల ఉత్పత్తిదారులకు లాభదాయకంగా ఉండటమే కాదు..ఆర్థికంగా కూడా చాలా ప్రయోజనకంరంగా ఉంటుంది.

**అన్ని సీజన్లకు అనువైన రెడీమేడ్ ఫీడ్**

మునగాకుని ఇప్పటివరకు ఆకు కూరలు లేదా ఔషధంగా మాత్రమే భావించేవారు. అయితే ఇక నుంచి ఇది పశుగ్రాసానికి సూపర్‌ఫుడ్‌గా మారింది. శాస్త్రవేత్తల ప్రకారం దీని ఆకులలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం, పాలు, గుడ్ల కంటే ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ ఉన్నాయి. ఈ మునగాకులో దాదాపు 21.53 శాతం ముడి ప్రోటీన్, 24.07 శాతం యాసిడ్ డిటర్జెంట్ ఫైబర్ మరియు 17.55 శాతం న్యూట్రల్ డిటర్జెంట్ ఫైబర్ ఉన్నాయి. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని దీనికి ఉన్న మరొక గొప్ప గుణం ఏమిటంటే.. ఈ మునగ చెట్టు కరువు పరిస్థితులలో కూడా సులభంగా పెరుగుతుంది. తక్కువ నీరు ఉన్న భూమిలో కూడా ఈ మొక్కను పెంచవచ్చు. కోసిన వెంటనే ఆకులు పెరగడం మొదలు మునగ చెట్లను 50-50 లేదా 30-30 సెం.మీ దూరంలో నాటితే.. తక్కువ సమయంలోనే సమృద్ధిగా ఆకులు దిగుబడి వస్తుందని, మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని ఎండిన తర్వాత ఆ ఆకులను ఆహారంగా మార్చవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బుందేల్‌ఖండ్ ఆర్థిక వ్యవస్థలో పాల ఆధారిత మార్పు తీసుకురావడానికి ఈ ఆవిష్కరణను ఆచరణలో పెట్టమని ఇప్పుడు శాస్త్రవేత్తలు పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తున్నారు. ఝాన్సీ నుంచి ప్రారంభమైన ఈ ప్రయోగం ఇప్పుడు మొత్తం దేశానికి కొత్త ఆశాకిరణంగా ఉద్భవిస్తోంది. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని

# భారత రైల్వే కీలక నిర్ణయం.. ఇప్పుడు రైళ్లలో కూడా బ్లాక్ బాక్స్ ఏర్పాటు!



భారత రైల్వే ప్రయాణికుల కోసం కొత్త కొత్త సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు కూడా పెరిగిపోతున్నాయి. ప్రమాదాలను అరికట్టేందుకు రైల్వే చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు రైళ్లలో బ్లాక్ బాక్స్‌ను ఏర్పాటు చేయనుంది. ఇది సాధారణంగా విమానాల్లో మాత్రమే ఉంటుంది. కానీ ఇప్పుడు రైళ్లలో ఏర్పాటు చేసేందుకు.. బ్లాక్ బాక్స్.. దీని చాలా సార్లు వినే ఉంటారు. దీనిని విమానాలలో ఏర్పాటు చేస్తారు. బ్లాక్ బాక్స్‌లో పైలట్ మాట్లాడిన మాటలు పూర్తిగా రికార్డు అవుతాయి. దీని వల్ల ప్రమాదం జరిగేందుకు కారణాలను తెలుసుకోవచ్చు. విమానాల మాదిరిగానే ఇప్పుడు ప్రతి రైలులోనూ బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయనుంది రైల్వే. ఈ బ్లాక్ బాక్స్ రైలు ఇంజిన్‌లో అమర్చుతారు. లోకో పైలట్ ప్రతి కార్యాచరణ దానిలో రికార్డ్ అవుతుంది. సంభాషణ ఆడియో-వీడియో రికార్డింగ్ ఉంటుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేశారు. కొత్త రైళ్ల ఇంజిన్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయడానికి టెండర్లు కూడా జారీ చేశారు. అంటే బనారస్ లోకో వర్క్స్ ఈ టెండర్లను జారీ చేసింది. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి రవాణా చేయడానికి రైల్వేల భారీ నెట్‌వర్క్ పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో ప్రమాదాలకు కారణాన్ని కనుగొనడంలో, వాటిని నివారించడంలో బ్లాక్ బాక్స్ వంటి సాంకేతికత చాలా సహాయపడుతుంది. హై స్పీడ్ రైళ్ల ఆపరేషన్ కారణంగా దీని అవసరం మరింతగా అనుభూతి చెందుతోంది. రైలు ప్రమాదాలను నివారించడానికి రైల్వేలు ఈ చర్య తీసుకోబోతున్నాయి. విమానాల మాదిరిగానే సుదూర రైళ్ల ఇంజిన్లలో 'బ్లాక్ బాక్స్ ' ఏర్పాటు చేయనున్నారు. లోకో పైలట్ క్యాబిన్, స్థానిక రైళ్ల మోటార్‌మ్యాన్ క్యాబిన్‌లను క్రూ వాయిస్ అండ్ వీడియో రికార్డింగ్ సిస్టమ్‌తో అమర్చనున్నారు. దీనితో పాటు బోగీ వెలుపల ఆడియో విజువల్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తారు . లోకో పైలట్ క్యాబిన్‌లో కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాల ద్వారా లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ పర్యవేక్షిస్తారు. ఇవన్నీ వ్యవస్థలో నమోదు అవుతాయి. అలాగే విమాన ప్రమాదంలో బ్లాక్ బాక్స్ సహాయపడినట్లే ఈ వ్యవస్థ ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితిలో రైల్వేలకు సహాయపడుతుంది. ఈ సాంకేతికత సహాయంతో రైలు ప్రమాదం జరిగినప్పుడు అసలు కారణాన్ని కనుగొనవచ్చు.

# కస్టమర్లకు అలర్ట్.. ఆగస్ట్‌లో 15 రోజులు బ్యాంకులు బంద్.. ఏయే రోజుల్లో అంటే..




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను విడుదల చేస్తుంటుంది. ఆగస్ట్ నెలలో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆగస్ట్ నెల ముగిసే వరకు ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం.. చాలా మందికి ప్రతి రోజు బ్యాంకు నిమిత్తం పనులు ఉంటాయి. అలాంటి వారు నెలలో ఏయే రోజుల్లో బ్యాంకులు మూసి ఉంటాయోనన్న విషయాన్ని ముందస్తుగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకుంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆగస్టు నెలలో బ్యాంకులకు చాలా రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఏకంగా నెలలో సగం రోజులు బ్యాంకులు మూసి ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను విడుదల చేస్తుంటుంది. ఆగస్ట్ నెలలో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆగస్ట్ నెల ముగిసే వరకు ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం.

ఆగస్టు 3, ఆదివారం: దేశ వ్యాప్తంగా సాధారణ సెలవు ఉంటుంది.

ఆగస్టు 8, శుక్రవారం: సిక్కిం, ఒడిశా ప్రాంతాల్లో సెలవు (గిరిజన పండుగ.. టెండాంగ్‌లో రమ్ ఫండ్)

ఆగస్టు 9, శనివారం: రెండో శనివారం సాధారణ సెలవు, అలాగే రక్షా బంధన్ పండుగ

ఆగస్టు 10, ఆదివారం: దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 13, బుధవారం: మణిపూర్‌లో రాష్ట్ర స్థాయి పండుగ (దేశ భక్తి దివస్)

ఆగస్టు 15, శుక్రవారం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 16, శనివారం: జన్మాష్టమి, ఇంకా పార్సీ నూతన సంవత్సర సెలవు

ఆగస్టు 17, ఆదివారం: సాధారణ సెలవు

ఆగస్టు 19, మంగళవారం: త్రిపురలో సెలవు (మహారాజా బీర్ బిక్రమ్ కిషోర్ మాణిక్య బహదూర్ జన్మదినం)

ఆగస్టు 23, శనివారం: నాలుగో శనివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

ఆగస్టు 24, ఆదివారం: దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు

ఆగస్టు 25, సోమవారం: అసోంలో బ్యాంకులకు సెలవు (శ్రీమంత శంకరదేవుని తిరుభావ తిథి)

ఆగస్టు 27, బుధవారం: గణేష్ చతుర్థి సందర్భంగా ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, గుజరాత్, గోవా, తమిళనాడు, మహారాష్ట్రలో బ్యాంకులకు సెలవు

ఆగస్టు 28, గురువారం: నువాఖై, గణేష్ చతుర్థి సందర్భంగా గోవా, ఒడిశా ప్రాంతాల్లో సెలవు

ఆగస్టు 31, ఆదివారం: సాధారణంగా దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

అయితే ఈ బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించకపోవచ్చు. ఆయా రాష్ట్రాల పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి ఉంటాయి. బ్యాంకులకు సెలవు ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ సేవలు యధావిధిగా కొనసాగుతాయి. ఇందులో ఎలాంటి ఆటంకం ఉండదు. ఏటీఎంలు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఇతర ఆన్‌లైన్ లావాదేవీలు కొనసాగుతాయి.

# త్వరలోనే పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలో చికిత్స ప్రారంభం! ఎయిమ్స్, టాటా క్యాన్సర్ సహకారంతో..




పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఆయుర్వేదం, ఆధునిక వైద్యాల సమన్వయాన్ని లక్ష్యంగా చేసుకుని గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. 300 మందికి పైగా నిపుణులు పాల్గొని, ఆధారాల ఆధారిత వైద్యం, సమగ్ర వైద్యంపై చర్చించారు. పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం ఏకీకరణ, సమన్వయం లక్ష్యంతో ప్రపంచ వేదికను అందించడానికి ఈ సమావేశం నిర్వహించారు. 16 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 విద్యా సంస్థల నుండి 300 మందికి పైగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లో ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఉన్నత వైద్య, విద్యా సంస్థల నుండి వైద్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ఆరోగ్య సాంకేతిక నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పూజ్య స్వామి రామ్‌దేవ్ మహారాజ్ పెద్ద ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, త్వరలో పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో టాటా క్యాన్సర్ హాస్పిటల్, సర్ గంగా రామ్ హాస్పిటల్ సహకారంతో ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రపంచ స్థాయి చికిత్సను తక్కువ ఖర్చుతో అందించనున్నట్లు ఆయన అన్నారు. ప్రారంభ సెషన్‌లో యోగా రిషి స్వామి రామ్‌దేవ్, పతంజలి విశ్వవిద్యాలయం, ఆయుర్వేద శిరోమణి ఆచార్య బాల్‌కృష్ణ వైస్ ఛాన్సలర్ ఆయుర్వేద అవతారన్, ఇంటిగ్రేటెడ్ పతి, సదస్సు, సారాంశ బుక్‌లెట్‌తో సహా అతిథులు మూడు ముఖ్యమైన పుస్తకాలను కూడా విడుదల చేశారు.

ఈ సందర్భంగా విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్, పతంజలి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బాల్‌కృష్ణ నుండి డాక్టర్ శ్రేయ, డాక్టర్ రాధిక, డాక్టర్ ముఖేష్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఆధారాల ఆధారిత వైద్యంతో పాటు ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, వైద్య శాస్త్రం డబ్బు సంపాదించడానికి కాదు, ప్రజా సంక్షేమం కోసం ఉండాలని స్వామి రామ్‌దేవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 9 వైద్య విధానాల గురించి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ, ఆయుర్వేదం దాని సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిందని, ఇతర వ్యవస్థలు వాటి నిర్దిష్ట ప్రదేశాలు లేదా సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందాయని అన్నారు. మహర్షి చరక్, ఆచార్య సుశ్రుత కాలం గురించి శాస్త్రీయ ఆధారాలు, భౌగోళిక, పర్యావరణ ఆధారాలను కూడా ఆయన వివరంగా వివరించారు. పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో ఆధునిక వైద్య వ్యవస్థ ద్వారా తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి చికిత్స అందించబడుతుందని, వైద్యం పేరుతో కుట్ర, దోపిడీని అంతం చేయడానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ బరే?డి, డాక్టర్ విపిన్ కుమార్ జనరల్ సెక్రటరీ ఇంటిగ్రేటెడ్ ఆయుష్ కౌన్సిల్, డాక్టర్ సునీల్ అహుజా, పద్మశ్రీ డాక్టర్ బిఎన్ గంగాధర్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్, డాక్టర్ విశాల్ మాగో ప్రొఫెసర్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి ఎయిమ్స్ రిషికేశ్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఆయుష్ కార్యక్రమం, మొదటి సెషన్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బిఎన్ గంగాధర్, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఒడిశా ప్రభుత్వ సాధికార కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ డి గోపాల్ సి నందా అధ్యక్షతన ప్రారంభమైంది.

ఇందులో పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లోని గురు రవిదాస్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైద్య రాకేష్ శర్మ, ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఇఎన్‌టి విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ మను మల్హోత్రా, కోల్‌కతాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ ప్రొఫెసర్ పులక్ ముఖర్జీ తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం రెండవ సెషన్‌లో, ఎయిమ్స్ రిషికేశ్‌లోని జెరోంటాలజీ విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మీనాక్షి ధర్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ ఫిజియోథెరపీ విభాగం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్య డీన్ డిసిబి ధన్‌రాజ్ అనే ఇద్దరు వక్తలు మూడు వ్యాధుల నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు, అవి సిఓపిడి. దీని తరువాత, జైపూర్‌లోని డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ప్రొఫెసర్ పి.హేమంత కుమార్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ సర్జరీ విభాగం ప్రొఫెసర్ సచిన్ గుప్తా ఫిస్టులా నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు. అదే క్రమంలో పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ ప్రొఫెసర్ హెల్త్ సర్కిల్, యోగా విభాగం డాక్టర్ రామన్ సంత్రా, డాక్టర్ ధీరజ్ కుమార్ త్యాగి, ఎయిమ్స్ రిషికేశ్ వైద్య విభాగం డాక్టర్ మోనికా పఠానియా వ్యాధి నివారణ పద్ధతులపై తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఇదే క్రమంలో సమాంతరంగా జరుగుతున్న పోస్టర్ సెషన్‌కు డాక్టర్ ప్రదీప్ నయన్, డాక్టర్ రష్మి అతుల్ జోషి, డాక్టర్ కనక్ సోని మరియు డాక్టర్ రామకాంత్ మార్డే అధ్యక్షత వహించారు. ప్రారంభ సెషన్‌లో పతంజలి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పరమ పూజ్య స్వామి రామ్‌దేవ్ జీ మహారాజ్, వైస్ ఛాన్సలర్ పరమ పూజ్య ఆచార్య బాలకృష్ణ మహారాజ్ ముఖ్య అతిథులను పూలమాలలు వేసి, అంగవస్త్రం, గంగాజలి సమర్పించి స్వాగతించారు. ఆ తర్వాత ముఖ్య అతిథులు దీపాలు వెలిగించడం, పతంజలి విశ్వవిద్యాలయానికి చెందిన చంద్రమోహన్, అతని బృందం కుల్ గీత్, ధన్వంతరి వందన ప్రదర్శనతో సమావేశం ప్రారంభమైంది. తర్వాత పతంజలి పరిశోధనా సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ అనురాగ్ జీ స్వాగత ప్రసంగం చేశారు.

# కుప్పకూలిన బంగారు గని..



**జకార్త:** ఇండోనేసియాలోని వెస్ట్ సుమత్రా ప్రావిన్స్‌లో బంగారు గని శుక్రవారం కుప్పకూలింది. ఈ ఘటనలో 15 మంది సజీవ సమాధి అయ్యారు. తప్పిపోయిన మరో ఏడుగురి ఆచూకీ కోసం అధికారులు గాలిస్తున్నారు. ఇండోనేసియాలో అక్రమ మైనింగ్‌లు నిర్వహించడం పరిపాటిగా మారింది. రక్షణ చర్యలు లేకుండానే డబ్బు ఆశ చూపి అక్రమార్కులు పనులు చేయించుకుంటున్నారు. దీంతో ప్రజల ప్రాణాలు గాల్లో పెట్టిన దీపంలా మారాయి. మైనింగ్ జరుగుతున్న ప్రాంతానికి చేరుకోవడం కూడా అధికారులకు పెద్ద పనిగా మారింది.అయితే భారీ వర్షాలవల్లే ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. గురువారం సాయంత్రం నుంచి ఇండోనేసియాలోని చాలా ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. వర్షం ధాటికి సోలోక్ జిల్లాలోని అక్రమ గని కూలిపోయిందని ప్రావిన్షియల్ డిజాస్టర్ ఏజెన్సీ హెడ్ ఇర్వాన్ ఎఫెండి తెలిపారు. గనిలో చిక్కుకుపోయిన మృతదేహాలు, క్షతగాత్రులను బయటకి తీసుకురావడానికి అధికారులు శ్రమిస్తున్నారు.ఘటనా స్థలానికి చేరుకోవడానికే 8 గంటలపాటు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుందని అధికారుల బృందంలోని ఓ సభ్యుడు తెలిపారు. ఈ లోపు క్షతగాత్రుల పరిస్థితి విషమించే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. తమ కుటుంబ సభ్యులు కనిపించట్లేదని ఇప్పటికే పలువురు ఫిర్యాదు చేశారు. సంఘటన జరిగినప్పుడు గనిలో 25 మంది వరకు ఉన్నారని.. 15 మంది మరణించారని, ముగ్గురు తీవ్రంగా గాయపడగా.. ఏడుగురు ఆచూకీ లభించట్లేదని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు.

# అమెరికాలో హిందూ ఆలయంపై దాడి



కాలిఫోర్నియాలోని ఒక హిందూ ఆలయంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. శాక్రమెంటోలోని బాప్స్ శ్రీ స్వామినారాయణ్ మందిరంపై "హిందువులు వెళ్లిపోవాలి" అంటూ నినాదాలు రాసి అక్కడ విధ్వంసం సృష్టించినట్లు ఆసంస్థ తెలిపింది. పది రోజుల వ్యవధిలోనే హిందువులకు వ్యతిరేకంగా ఇలాంటి దాడులు జరగడం ఇది రెండోసారి అని బాప్స్ ప్రజా వ్యవహారాల విభాగం పేర్కొంది. ఈ నెల 17న న్యూయార్క్‌లోని స్వామి నారాయణ్ మందిర్ వద్ద కూడా ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. ఈ ఘటనను తమ సంస్థ తీవ్రంగా ఖండిస్తోందని బాప్స్ పేర్కొంది. ఇలాంటి విద్వేషపూరితమైన నేరాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగంతో కలిసి పనిచేస్తామని తెలిపింది. తాజాగా కాలిఫోర్నియాలో జరిగిన దాడిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ఆ నాలుగు విషయాలను భార్య దగ్గర దాచాల్సిందే లేదంటే జీవితం నరకం



సాధారణంగా భార్యాభర్తల మధ్య రహస్యాలు ఉంటే జీవితం నరకప్రాయమవుతుందని చెబుతుంటారు. సంసారం సాఫీగా సాగాలంటే అన్ని విషయాలను ఒకరికొకరు పంచుకోవాలని అంటుంటారు. కానీ అచార్య చాణిక్యుడు మాత్రం మగవాడు తన జీవితం నరకం కాకూడదంటే భార్య దగ్గర ఓ నాలుగు విషయాలను రహస్యంగా ఉంచాలని తెలిపాడు. పొరపాటున కూడా ఆ నాలుగు విషయాలను భార్యకు చెప్పకూడదని తన నీతిశాస్త్రంలో పేర్కొన్నాడు. చాణిక్యుడు భార్య దగ్గర గోప్యంగా ఉంచాలన్న నాలుగు విషయాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తన బలహీనత**

మగవాళ్లు తమ బలహీనతను ఎప్పుడూ భార్యలకు తెలియకుండా దాచుకోవాలని ఆచార్య చాణిక్యుడు చెప్పారు. భర్త బలహీనతలు తెలిస్తే భార్య వాటిని ఉపయోగించుకుని తనకు కావాల్సిన పనులు చేయించుకుంటుందని, నలుగురిలో మిమ్మల్ని మీరుగా ఉండకుండా చేస్తుందని పేర్కొన్నారు. దాంతో మగవాళ్లు ప్రజా జీవితంలో ఇబ్బంది పడుతారని తెలిపారు.

**తన సంపాదన**

భర్త తన బలహీనతతోపాటు భార్య దగ్గర దాచి ఉంచాల్సిన మరో విషయం సంపాదన అని చాణిక్యుడు పేర్కొన్నారు. భర్త తన పూర్తి సంపాదన గురించి భార్యకు చెబితే.. అందులోని ప్రతి పైసాకు లెక్కలు అడుగుతుందని, అవసరమైన ఖర్చులకు కూడా అడ్డు తగులుతుందని తెలిపారు. దాంతో చిన్న ఖర్చు కూడా భార్యకు తెలిసి గొడవకు దిగుతుందని, ఇది సంసారాన్ని దెబ్బతీస్తుందని చెప్పారు.


**చేసిన దానం**

భార్య దగ్గర భర్త దాచి ఉంచాల్సిన మూడో విషయం తాను చేసిన దానం గురించి. చేసిన దానం గురించి భార్యకు చెబితే ఆ దానం ఎందుకు చేశావని గొడవపడవచ్చునని, దాంతో చేసిన దానం వ్యర్థమవుతుందని చాణిక్యుడు చెప్పారు. అలాంటి దానంతో పుణ్యం దక్కదని అన్నారు.

**జరిగిన అవమానం**

భర్త తన భార్య దగ్గర గోప్యంగా ఉంచాల్సిన మరో విషయం జరిగిన అవమానమని అచార్య చాణిక్యుడు తెలిపాడు. భర్తకు జరిగిన అవమానం ఏ భార్య కూడా సహించదు. దాంతో భర్తకు జరిగిన అవమానం గురించి తలుచుకుని బాధపడుతుందని, ఇంట్లోని ఇతరులకు చెప్పుకుని ఆవేదన చెందుతుందని, దాంతో ఇంట్లోని వారందరూ బాధపడే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.

# అక్టోబర్ 3 నుంచి ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు




దసరా నవరాత్రులకు ఇంద్రకీలాద్రి ముస్తాబవుతున్నది. కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. అక్టోబర్ 3న ఘట స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అదే నెల 12న విజయదశమి వేడుకతో ముగుస్తాయి. అదే రోజు సాయంత్రం కృష్ణా నదిలో తెప్పోత్సవం జరుగనుంది. శరన్నవరాత్రులు దుర్గాదేవి అవతారాలను శక్తి, జ్ఞానానికి సంబంధించిన దేవతగా పూజిస్తారు. ముల్లోకాలకు మూలపుటమ్మ దుర్గమ్మను ఆశ్వయుజ మాసంలో వచ్చే శరన్నవరాత్రులలో దర్శిస్తే ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని కూడా పొందవచ్చనని భక్తులు విశ్వసిస్తారు. ఇక దసరా నవరాత్రుల్లో అమ్మవారు ఏ రోజు ఏ అలంకారంలో దర్శనమిస్తారో తెలుసుకుందాం..

**అమ్మవారి అలంకారాలు..**

అక్టోబర్ 3- బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారం
అక్టోబర్ 4- గాయత్రీ దేవి అలంకారం
అక్టోబర్ 5- అన్నపూర్ణా దేవి అలంకారం
అక్టోబర్ 6- లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం
అక్టోబర్ 7- మహా చండీ దేవి అలంకారం
అక్టోబర్ 8- మహాలక్ష్మీ దేవి అలంకారం
అక్టోబర్ 9- సరస్వతీ దేవి అలంకారం (మూల నక్షత్రం)
అక్టోబర్ 10- దుర్గా దేవి అలంకారం (దుర్గాష్టమి )
అక్టోబర్ 11- మహిషాసుర మర్దిని దేవి అలంకారం (మహర్నవమి)
అక్టోబర్ 12- ఉదయం మహిషాసుర మర్దిని దేవిగా, సాయంత్రం రాజరాజేశ్వరి దేవిగా అలంకారం (విజయదశమి)

# మర్చిపోయే ప్రసక్తి ఉండదు




ఊహ తెలిసింది మొదలు.. మెదడులో అన్నీ స్టోర్ అవుతుంటాయి. ఫలాన రోజు అలా జరిగింది.. ఆ రోజు మేం అక్కడికి వెళ్లాం.. అది చేశాం.. ఇది తిన్నాం.. అని చెబుతుంటాం. అయితే, అన్ని మెమొరీస్‌కి కచ్చితంగా ఓ ట్యాగ్ ఉంటుంది. అదే తేది. సందర్భాలు, సంఘటనలు.. ఇలా ఏదైనా తేదీలతోనే గుర్తు పెట్టుకుంటాం. తిరిగి సెలెబ్రేట్ చేసుకుంటాం. ఎంత గుర్తుకున్నా కాలక్రమంలో కొన్ని ఈవెంట్స్‌ని మర్చిపోతుంటాం. అవి పుట్టినరోజులు అయ్యిండొచ్చు%ా% పెళ్లి రోజులు కావచ్చు.. అలా జరగకుండా ఉండాలంటే? ఈవెంట్ ఏదైనా మిస్ కాకుండా అటెండ్ అవ్వాలంటే? సింపుల్‌గా గూగుల్ క్యాలెండర్ సాయం తీసుకోవచ్చు. సంప్రదాయ పద్ధతిలోనే కాకుండా.. చాలా సింపుల్ టెక్నిక్‌తో ముఖ్యమైన తేదీల్ని ఆయా కాంటాక్ట్‌లకు జత చేయొచ్చు. ఉదాహరణకు.. మీ ఫోన్‌లోని ఓ వ్యక్తి పుట్టిన రోజుని గుర్తుంచుకోవాలి అనుకుందాం. అప్పుడు ఏం చేస్తారంటే.. ఫోన్‌లోని గూగుల్ కాంటాక్ట్స్‌లోకి వెళ్లాలి. అతని ఫోన్ నెంబర్‌ని ట్యాప్ చేయాలి. తిరిగి తెర పైభాగంలో కనిపించే 'పెన్సిల్ ఐకాన్'ని తాకాలి.దీంతో ఎడిట్ కాంటాక్ట్ ఓపెన్ అవుతుంది. అక్కడ కనిపించే ఆప్షన్స్‌లోని 'యాడ్ సిగ్నిఫికెంట్ డేట్'ని ట్యాప్ చేయాలి. దీంతో వారికి సంబంధించిన ముఖ్యమైన తేదీలను మార్క్ చేయవచ్చు. 'నోట్స్'లో ఆ తేదీ గురించి రాయొచ్చు. ఉదాహరణకు పుట్టిన రోజు అయితే.. ఎలా ప్లాన్ చేయాలో డిస్క్రిప్షన్ రాసుకుని 'సేవ్' చేయాలి. అంతేకాదు.. ఆయా ముఖ్యమైన తేదీలను నోటిఫికేషన్స్ రూపంలో మీకు ఒకటిరెండ్రోజులకు ముందే వచ్చేలా చేయొచ్చు. అందుకు యాడ్ చేసి సిగ్నిఫికెంట్ డేట్ పక్కనే కనిపించే 'బెల్' ఐకాన్‌ని సెలెక్ట్ చేయాలి. ఏ రోజు.. ఏ టైమ్‌కి మీకు నోటిఫికేషన్ రావాలో సెట్ చేసుకునే వీలుంది. ఈ ప్రాసెస్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో ఒకేలా ఉంటుంది. ఒకవేళ మీరు దీన్ని డెస్క్‌టాప్ మీద చేద్దాం అనుకుంటే.. గూగుల్ కాంటాక్ట్స్ వెబ్‌సైట్ ఓపెన్ చేసి తేదీలను యాడ్ చేసుకోవచ్చు. ఒకవేళ ఎప్పుడైనా ఈవెంట్స్‌ని తొలగించాలనుకుంటే%ా% గూగుల్ కాంటాక్ట్స్‌లోకి వెళ్తే 'రిమూవ్' ఆప్షన్ కనిపిస్తుంది. ట్యాప్ చేస్తే సరి! అంతేకాదు.. 'హైడ్' కూడా చేసుకోవచ్చు.

# తక్కువ ఖర్చుతోనే లక్షద్వీప్ టూర్ ప్యాకేజీలు మిస్ చేసుకోకండి



ప్రపంచంలోని అత్యంత అద్భుతమైన ఉష్ణమండల ద్వీప వ్యవస్థలలో లక్షద్వీప్ ఒకటి. కేరళ తీరానికి 220-440 కిలో మీటర్ల దూరంలో ఇది ఉంది. ఈ ద్వీపాలు విలువైన పర్యావరణ, సాంస్కృతిక వారసత్వాన్ని భావి తరాలకు అందిస్తున్నాయి. ఈ ద్వీపాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది పగడపు దిబ్బ. ఇది ఒక సహజమైన విశ్రాంతి ప్రదేశం. ఈ లక్షద్వీప్ 36 ద్వీపాల సమూహం. ఈ లక్షద్వీప్ నీటి అడుగున దృశ్యాలు రంగురంగులుగా ఊపిరిబిగపట్టి చూడాల్సినంత సుందరంగా ఉంటాయి. లక్షద్వీప్ సరస్సు ఈత కొట్టడానికి, విండ్-సర్ఫింగ్, డైవింగ్, స్నార్కెలింగ్, కయాకింగ్ లాంటి నీటి క్రీడలకు అనువుగా ఉంటుంది.

ఇక్కడ ప్రతి ద్వీపంపైన మంచు తెల్లని పగడపు ఇసుకతో కప్పి ఉంటుంది. తేట తెల్లని నీరు, రకరకాల సముద్ర జీవులు ఈ ద్వీపాల అందాన్ని ఇనుమడింపజేస్తుంటాయి. ఈ ద్వీపాలు ప్రధాన భూభాగానికి అనుసంధానమై, పర్యాటకుల కోసం ఇక్కడ ఓడ, హెలికాప్టర్, ఎయిర్‌లైన్స్, మెకనైజ్డ్ సెయిలింగ్ లాంటి సదుపాయాలను కలిగి ఉన్నాయి. ఈ లక్షద్వీప్‌ను సందర్శించాలనుకునే వారికి రకరకాల ప్యాకేజీలు ఉన్నాయి. ఆ ప్యాకేజీల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**1. లక్షద్వీప్ సముద్రం**

లక్షద్వీప్ సముద్రం అనేది ఐదు రోజుల సముద్ర యాత్ర. %వీ.ఎ% కవరత్తి ఓడలో కవరత్తి, కల్పేని, మినీకాయ్ దీవులను సందర్శించవచ్చు. ఈ ప్యాకేజీ కింద ఐదు రోజుల దీవుల పర్యటన పగటిపూట ఉంటుంది. మధ్యాహ్నం లంచ్ అందిస్తారు. రాత్రి వేళల్లో ఓడలోనే బస చేస్తారు. %వీ.ఎ% కవరత్తిలో 150 డైమండ్ క్లాస్ వసతి ఉంది. పగటిపూట యాత్ర సందర్భంగా ఈత, స్నార్కెలింగ్ ఇతర వాటర్ స్పోర్ట్స్‌ను సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. ఏడాది నుంచి 10 ఏళ్ల వయసు వరకుగల పర్యాటకులను చిన్న పిల్లలుగా పరిగణిస్తారు.

చార్జీలు (డైమండ్ క్లాస్)
పెద్దలకు %-% రూ.37500 o 5 శాతం జీఎస్టీ
పిల్లలకు %-% రూ.33000 o 5 శాతం జీఎస్టీ
చార్జీలు (గోల్డ్ క్లాస్)
పెద్దలకు %-% రూ.28500 o 5 శాతం జీఎస్టీ
పిల్లలకు %-% రూ.22500 o 5 శాతం జీఎస్టీ
నోట్: డిసెంబర్ నెలలో 10 శాతం పెంపు వర్తిస్తుంది.

**2. స్వేయింగ్ పామ్ ప్యాకేజీ**

ఈ స్వేయింగ్ పామ్ ప్యాకేజీ అనేది మినికాయ్ దీవికి ఆరు నుంచి ఏడు రోజుల టూర్. పర్యాటకుల కోసం ప్రత్యేకమైన %ూ/ఽ% కాటేజీలతోపాటు బీచ్‌ల ముందు నిర్మించిన ఇతర వ్యక్తిగత కాటేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. %వీ.ఎ% అరేబియన్ సముద్రం, %వీ.ఎ% లక్షద్వీప్ సముద్రం, కవరత్తి ఓడలలో ప్రయాణం సాగుతుంది.

**3. మెరైన్ వెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్**

మెరైన్ వెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ 4 నుంచి 7 రోజుల ప్యాకేజీ. కద్మత్ వరకు ఈ టూర్ ఉంటుంది. సముద్ర జీవుల ఔన్నత్యాన్ని, అందాలను ఆస్వాదించడానికి ఈ ప్యాకేజీ బాగుంటుంది. ఈ ప్యాకేజీలో ప్రతి పర్యాటకుడు దీవిపై 2 నుంచి 5 రోజులు సరదాగా గడపవచ్చు. వాటర్ స్పోర్ట్స్‌లో భాగంగా స్విమ్మింగ్, స్నార్కెలింగ్, కయాకింగ్ లాంటి ఆటలను ఎంజాయ్ చేయవచ్చు. కద్మత్‌లో పూర్తిస్థాయి వాటర్ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. సాహసం చేయగలిగిన వారు స్కూబా డైవింగ్, విండ్ సర్ఫింగ్, పారా సెయిలింగ్ లాంటి ఆటల్లో మునిగితేలవచ్చు.సూపర్ డీలక్స్ ఏసీ రూమ్‌కు ఇద్దరికైతే రూ.11 వేలు, ఒక్కరికైతే రూ.8 వేలు. అదనంగా ప్రతి మనిషికి రూ.5 వేలు. డీలక్స్ ఏసీ రూమ్‌కు ఇద్దరికి రూ.9 వేలు, ఒక్కరికి రూ.6 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.4 వేలు. ఎసీ స్టాండర్డ్ రూమ్‌కు ఇద్దరికి రూ.7 వేలు, ఒక్కరికి రూ.5 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.3500. నాన్ ఏసీ రూమ్‌కు ఇద్దరికి రూ.5 వేలు, ఒక్కరికి రూ.3 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.2500. డిసెంబర్‌లో 10 శాతం పెంపు వర్తిస్తుంది.

**4. తారాతాషి ప్యాకేజీ**

తారాతాషి ప్యాకేజీ కవరత్తి దీవి సందర్శనకు సంబంధించినది. కవరత్తి లక్షద్వీప్ పరిపాలనా రాజధాని. ప్యాకేజీలో భాగంగా దీవిలో నాలుగు నుంచి ఐదు రోజుల బస ఉంటుంది. అద్దపు అడుగు కలిగిన బోటులో స్విమ్మింగ్, స్నార్కెలింగ్, స్కూబా డైవింగ్ చేయవచ్చు. ప్యాకేజీలో భాగంగా ఇతర వాటర్ స్పోర్ట్స్‌ను కూడా ఆఫర్ చేస్తున్నారు. ఈ టూర్‌తో మీ హాలీడేస్ ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ ద్వీపంలో బీచ్ ముందుగల పర్యాటకుల గుడిసెల్లో బస ఉంటుంది.

సూట్ రూమ్‌కు ఇద్దరైనా ఒక్కరైనా కనీసం రూ.11 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.4 వేలు.

**5. తిన్నకరలో టెంట్‌లు**

ఈ ప్యాకేజీ మీరు మీ సొంత దీవుల్లో ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. తిన్నకర దీవి బంగారం దీవికి ఎదురుగా ఉంటుంది. విస్తారమైన సరస్సు తీరంతోపాటు పగడపు ఒడ్డును కలిగి ఉండటం ఈ దీవి ప్రత్యేకత. ఈ తిన్నకర అనేది అగట్టి నుంచి ఈశాన్యంగా 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న కన్నీటి చుక్క ఆకారపు దీవి. ఈ దీవిలోని పనోరమా ఆవరణ, అద్భుతమైన సరస్సులు, సిల్వాన్ సముద్ర తీరాలు, ఎండలో తడిసిన ఇసుక, అద్భుతమైన సముద్ర వృక్షజాలం, జంతుజాలం మిమ్మలను మంత్రముగ్ధులను చేస్తుంది. కయాక్స్, గ్లాస్ బాటమ్డ్ బోట్స్ లాంటి వాటర్ స్పోర్ట్స్ క్రాఫ్ట్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. మీరు బీచ్ వాలీబాల్ ఆడవచ్చు, సన్ బాత్ చేయవచ్చు.

గుడారాలకు అద్దె ఇద్దరికి రూ.10 వేలు, ఒక్కరికి రూ.8 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.4 వేలు.


**6. బంగారం దీవిలో కాటేజీలు**

ఈ బంగారం దీవి 120 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ దీవిలో జనావాసాలు లేవు. ఈ దీని పగడపు దిబ్బలచే ఆవరింపబడిన సరస్సుతో చుట్టుముట్టబడి ఉంటుంది. ఇది ప్రపంచంలోని ఉత్తమ విహార ప్రదేశంగా గుర్తింపు పొందింది. బంగారం దీవి నిండా ఉన్న కొబ్బరి తోటల్లో అందమైన చేపలు, పందికొక్కులు, చిలుకలు, పఫర్ ఫిష్‌లు, సన్యాసి పీతలు, సముద్ర పక్షులు కనువిందు చేస్తాయి. స్కూబా డైవింగ్, బీచ్ గేమ్స్, స్విమ్మింగ్, స్నార్కెలింగ్, డీప్ సీ ఫిషింగ్ వంటి అనేక సాహసాలు చేసే సౌకర్యం ఉంది. రిసార్ట్‌లో 60 పడకల బీచ్ కాటేజీలు (నాన్ ఏసీ), అనేక వంటకాలను అందించే బహుళ-వంటకాల రెస్టారెంట్ ఉన్నాయి. విమానాశ్రయం ఉన్న అగట్టి నుంచి బంగారం దీవికి చేరుకోవచ్చు.చార్జీలుజి కాటేజీల చార్జీ ఒక్కరైనా ఇద్దరైనా కనీసం రూ.18 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.8500.

**7. స్కూబా డైవ్ ప్యాకేజీ**

ఈ ప్యాకేజీలో భాగంగా అన్ని డైవింగ్ పరికరాలను అందిస్తారు. స్విమ్మింగ్ స్కిల్స్, డైవింగ్‌కు అభ్యర్థి ఫిట్‌గా ఉన్నట్లు తెలిపే డాక్టర్ సర్టిఫికెట్ తప్పనిసరి. డైవింగ్ కోర్సులో పాల్గొనడానికి కనీస వయస్సు 14 సంవత్సరాలు ఉండాలి.

# వర్సిటీకి పాల్కుర్కి పేరు సముచితం



తెలుగు భాషా సంస్కృతులకు, చరిత్రకు 'తెలంగాణ' తొట్ట తొలుత వికాస కేంద్రంగా నిలిచింది. ఆ తర్వాతే మిగతా తెలుగు నేలకు సంస్కృతీ వికాసం విస్తరించింది. అలాంటి బంగారు నేలపై వెయ్యేండ్లకు పైగా చారిత్రక సాక్ష్యంగా నిలిచిన భాగ్యనగరం నేడు తెలుగు వారలకు వికాసభూమి, నివాస భూమి, వ్యాపారకేంద్రం, విద్యల నిలయంగా నిలిచింది.తెలుగు భాష ప్రాచీనత్వం కోసం తెలంగాణ సాహిత్యాన్నే ఆధారంగా తీసుకొని ప్రాచీన హోదాను కేంద్రం నుంచి వాదించి, గెలిచి తెచ్చుకున్నాం. అలాంటి మనం ఓ విశ్వవిద్యాలయానికి అందులో ప్రాచీన సంస్కృతీ కళలకు పట్టుకొమ్మ అయిన విశ్వ విద్యాలయానికి ఒక ప్రాచీన మహాకవి పేరు పెట్టుకోలేమా? అసలు పాల్కుర్కి అధ్యయనాంశంగా ఒక పీఠమే ప్రభుత్వం ఏర్పర్చాలి. అలాంటిది ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఈ తెలుగు విశ్వవిద్యాలయానికి ఈ మహాకవి పేరు పెట్టుకోవడం ఎంతో సముచితం.ఈ హైదరాబాద్ మహానగరంలోని విద్యా వికాసానికి కేంద్ర స్థానాలైన విశ్వ విద్యాలయాల్లో తెలుగు విశ్వ విద్యాలయం ఒకటి. నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మానసపుత్రికగా, ఆయన హయాంలో అన్ని కళా కేంద్రాలను అంతర్గర్భీకరించుకొని నగరం నడి బొడ్డున అందరికీ అందుబాటులో నాంపల్లి కేంద్రంగా డిసెంబర్, 2 1985లో తెలుగు విశ్వవిద్యాలయం వికసించింది. దీన్ని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో 1998లో 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం'గా పేరు మార్చినారు. సంస్కృతం, జ్యోతిషం, క్లాసికల్ తెలుగు, నృత్యం, సంగీతం, చరిత్ర, ఇతర కళలు ఇలా అనేక సంస్కృతీ విభాగాలకు విద్యార్జన కేంద్రమైంది.ప్రస్తుతం ఉమ్మడి రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయి పదేండ్లు గడిచిన కారణంగా అన్ని అంశాల్లో విభజన అయి, ఈ విశ్వవిద్యాలయం కూడా ద్విధావిభక్తం అవుతోంది. తెలంగాణ విభాగానికి అనగా హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయానికి నామ్మీకరణం, నామ్మీకరణం దిశగా ప్రయాణిస్తున్నది. సురవరం ప్రతాపరెడ్డి పేరును ఇదివరలో కొందరు సూచించారు.అయితే, ఇవి ఆధునిక విద్యా విషయాల విశ్వవిద్యాలయాలు కావు. ప్రాచీన సాహిత్యం, సంస్కృతీ, కళల నిలయాలు. వీటికి ప్రాచీనుల పేర్లు తగినవిగా ఉంటాయి. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం (రాజమండ్రి), వేమన విశ్వ విద్యాలయం (కడప), తిక్కన విశ్వవిద్యాలయం (నెల్లూరు) వంటి పేర్లతో ఆంధ్రులు వాటిని సముచితంగా గౌరవించుకున్నారు. తెలంగాణలోని ఈ విశ్వవిద్యాలయానికి ప్రాచీన తెలుగు కవులు లేరా? పేర్లు దొరకవా? ఆధునిక తెలంగాణ వైతాళికుల పేర్లు పెట్టాలా? అనేది ప్రశ్న.బాగా ఆలోచిస్తే తెలంగాణకు ప్రాచీన సాహిత్య మణి కిరీటంలోని శిరోమణి వంటి పాల్కుర్కి సోమనాథుడున్నాడు. ఇతడు తెలంగాణకే కాదు, తెలుగు సాహిత్యానికే 'స్వతంత్ర తొలి తెలుగు కవి.' ఈతని శిష్ట సాహిత్యం, పద సాహిత్యం, శతక సాహిత్యం, స్తుతి సాహిత్యం పండితులకు పామరులకు ఉపాదేయమైంది. మిగిలిన కవులెలా ఉన్నా, ఈయన పేరు తెలియని తెలుగు వాడుండరు. ప్రసిద్ధుడైన ఈ మహాకవి తెలుగు సాహిత్య లోకానికే స్ఫూర్తిదాత. తెలంగాణ జాతికి నిత్యః ప్రాతః స్మరణీయుడు. అంతేకాదు, అత్యంత ప్రాచీనుడు. ఈయన కాలం 11వ శ. అంతం. ఇంత ప్రాచీనుడైన ప్రతిభావంతుడైన మహాకవి మరొకరు లేడు.తెలుగు భాష ప్రాచీనత్వం కోసం తెలంగాణ సాహిత్యాన్నే ఆధారంగా తీసుకొని ప్రాచీన హోదాను కేంద్రం నుంచి వాదించి, గెలిచి తెచ్చుకున్నాం. అలాంటి మనం ఓ విశ్వవిద్యాలయానికి అందులో ప్రాచీన సంస్కృతీ కళలకు పట్టుకొమ్మ అయిన విశ్వ విద్యాలయానికి ఒక ప్రాచీన మహాకవి పేరు పెట్టుకోలేమా? అసలు పాల్కుర్కి అధ్యయనాంశంగా ఒక పీఠమే ప్రభుత్వం ఏర్పర్చాలి. అలాంటిది. ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఈ తెలుగు విశ్వవిద్యాలయానికి ఈ మహాకవి పేరు పెట్టుకోవడం ఎంతో సముచితం. అందరికీ సమ్మతంగా ఉండే భేషైనా కీర్తిమంతమైన చర్య. ముఖ్యమంత్రి, విద్యామంత్రులు ఈ విషయంగా పరిశీలించగలరని మనవి.అయితే, సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు సంగతేమిటని ఒక ప్రశ్న తలెత్తుతుంది. వీరు తెలంగాణలోని ఆధునిక సాంస్కృతిక వైతాళికుల్లో ఆద్యగణనీయుడు. ఈయన తెలంగాణలో పుట్టకుంటే, తెలంగాణ సంస్కృతీ, కళావారసత్వం, రాజకీయ వికాసం ఒక వందేండ్ల వెనుకకు ఉండేదంటే అతిశయోక్తి కాదు. మరి అలాంటి మహానుభావుడి పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టరాదా అని ప్రశ్న. అయితే, ఒక ప్రాచీన మహాకవి కోసం తపించి, పాల్కుర్కి సోమనను గణనలోకి తీసుకున్నాం.సురవరం ప్రతాపరెడ్డి పేరును ఒక విశ్వవిద్యాలయానికి పెట్టవలసిందే. అంతటి యోగ్యత వారిది. ఆ బాధ్యత మనందరిది. ప్రస్తుతం పాలమూరు విశ్వవిద్యాలయం ఉంది. ఇది కొత్త విశ్వ విద్యాలయాల్లో ఒకటి. పైగా ఈ విశ్వవిద్యాలయం సురవరం వారి సొంత జిల్లాలోనిది. వారు ఆ జిల్లా వాసులే గనుక, వారిపేరు ఆ విశ్వవిద్యాలయానికి పెడితే సముచితంగా ఉంటుంది. 'సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం, లేదా సురవరం ప్రతాపరెడ్డి పాలమూరు విశ్వవిద్యాలయం' అన్నా సముచితంగా ఉంటుంది.అంతేకాదు తెలంగాణ రాష్ట్ర వాసులందరే కాక విశేషించి పాలమూరు జిల్లా స్థానికులు కూడా బాగా హర్షిస్తారు. ప్రతాపరెడ్డి గారంటే అభిమానించే వారు కూడా ఈ నిర్ణయాన్ని గౌరవిస్తారు, ఆహ్వానిస్తారు. సురవరం వారికి గూడా మనం ప్రేమపూర్వకంగా, నివాళి అర్పించినట్టుంటుంది. ఒకరు ప్రాచీన వైతాళికునిగా, మరొకరు ఆధునిక తెలంగాణ వైతాళికునిగా ఉభయులను 'పాల్కుర్కి సోమన, సురవరం ప్రతాపరెడ్డి గారలను' సంభావించి, సముచిత గౌరవమిచ్చి తెలంగాణ జాతికి వారిచ్చిన అమూల్య సంస్కృతీ వారసత్వాన్ని గౌరవించుకున్నట్టుంటుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com